# “మామట్టుకు మేము విని”

*7 Habits of Highly Effective People* అనే తన రచనలో స్టెఫన్ కోవే “ఈలాటి ఉద్దేశంతో” చదువవలసిందిగా ప్రజలను ప్రోత్సహించాడు. ఆ భావన అత్యంత సరళమైంది చాలా గాఢమైంది. కోవే యిలా రాశాడు:

> చురుకుదనంలో చిక్కుకొనడం విరామం లేని జీవితంలో, అతి కష్టం, ఎంతో కష్టంతో విజయమనే నిచ్చెనపై అధిరోహించడం నమ్మశక్యం కానంత సులభం, అది వేరొక వర్గానికి చెందిన గోడను ఆనుకొనియుందని కనుగొనడానికే.[1]

అతడు యిలా కొనసాగించాడు,

> విరామం లేని పనిలో మనం మునిగియుండవచ్చు, మనం బహుగా ఫలభరితమై యుండవచ్చు, అయితే మనస్సులో ఉద్దేశం కలిగి ఆరంభించినప్పుడే, మనం నిజంగా ఫలభరితమైయుంటాం.[2]

తన సొంత సమాధి కార్యక్రమాన్ని దృష్టిలో నిలుపుకోమని తన పాఠకులను అడుగుతూ కోవే తన పాయింటును వివరించాడు. (దృశ్యమంతా విషాదంగా మారకుండునట్లు యిటీవల అతడు దానిని ప్రామాణ్యపు విందుకు మార్చాడు!) నలుగురు మనుష్యులు మాట్లాడడానికి లేచి నిలిచేటప్పుడు, సమాధి కార్యక్రమానికి వచ్చిన బంధువులలో నీవు కూర్చున్నట్టు ఊహించు. వారిలో మొదటివాడు నీ కుటుంబానికి చెందినవాడు. రెండవవాడు నీ స్నేహితులలో ఒకడు. మూడవవాడు, నీ జత పనివాడు, మరియు నాల్గోవాడు నీవు హాజరయ్యే సంఘ సభ్యుడు. నీ గురించి వారు ఏమి చెప్పుతారని నీవు నిరీక్షిస్తావ్? మనలను గూర్చి వారు ఏమి చెప్పాలని మనం కోరుకుంటామో, అది మన జీవిత విధానాన్ని నడిపే మార్గ సూత్రంగా ఉండాలని కోవే సలహా యిస్తున్నాడు. మన జీవిత అంతాన్ని ఊహించడంవలన, నేడు మనం శ్రేష్ఠంగా సిద్ధ పడగలమని కోవే అంటాడు!

యోహాను సువార్తను మనం చదువనారంభిస్తుండగా, మనం చేయగోరేది కూడా అదే: అంతిమ ఉద్దేశాన్ని మనస్సులో ఉంచుకొని ఆరంభించు. అదృష్టవశాత్తు, ఈ సువార్త రచన యొక్క ఉద్దేశం స్పష్టంగా వ్యక్తపరచబడింది, మరియు మనం ఈ పరిశీలనలో ఎక్కడికి వెళ్లనైయున్నామో యోహాను 4:39-42 చిత్రిస్తుంది.

## యేసు మరియు సమరయ స్త్రీ

యోహాను 4లో యేసును ఆయన శిష్యులును ఇశ్రాయేలుకు దక్షిణముననున్న

యూదయాను విడిచి ఉత్తరముననున్న గలిలయకు వెళ్తున్నారు. ఈ రెండు ప్రాంతాలకు మధ్య సమరయ ఉంది. అక్కడ నివసించే జనులను యూదులు ఎంత హీనంగా నీచంగా చూస్తారంటే, ఆ ప్రాంతాన్ని తప్పుకొని తిరగడానికి తమకు సాధ్యమయ్యేంతగా జాగ్రత్తపడతారు. ఏదియెలాగున్నా, యేసు, ఆయన శిష్యులు సమరయగుండా పయనించారు. యాకోబు బావి అనే పొలిమేర చేరే సమయానికి వారు అలసి ఆకలిగొని యున్నారు. విశ్రాంతికై యేసు అక్కడ కూర్చుండియున్నాడు, శిష్యులేమో సుకారను సమీప గ్రామంలో ఆహారం కొనడానికి వెళ్లారు. ఆయన అక్కడ ఒంటరిగా ఉండగా, ఆ బావిలో నీళ్లు చేదుకొనడానికి ఒక స్త్రీ వచ్చింది. ప్రభువైన యేసుకు ఆ స్త్రీకి మధ్య జరిగిన సంభాషణతో సమరయలో విశ్వాసపు యాత్ర ఆరంభమయ్యింది!

తన వ్యక్తిగత జీవితం వైపు సంభాషణ తిరిగేటప్పటికి యేసు అసాధారణమైన వ్యక్తియని సమరయ స్త్రీ గుర్తింపనారంభించింది. "నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్మని" ఆయన ఆమెతో అన్నాడు (4:16). నాకు పెనిమిటి లేదని ఆమె జవాబు చెప్పింది. "యేసు ఆమెతో – నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాట సరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాదు; సత్యమే చెప్పితివనెను" (4:17, 18). "అప్పుడా స్త్రీ – అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను" అని బదులిచ్చింది (4:19).

ప్రభువైన యేసు, ఆ స్త్రీయు వారి సంభాషణను కొనసాగించుతూ, ఆరాధన, మెస్సీయా యొక్క రాక, యూదులు సమరయ్యుల మధ్యగల సమస్య అనే అంశాలను చర్చించారు. యేసు యొక్క శిష్యులు తిరిగి వచ్చారు, (ఆ స్త్రీ తన నీటి కడవను బావి యొద్ద విడిచిపెట్టి) ఊరిలోనికి వెళ్లి, యేసుతో తాను ముఖాముఖీగా మాట్లాడిన విషయాన్ని తెలియజేసింది. "–మీరు వచ్చి, నేను చేసినవన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి; ఈయన క్రీస్తుకాడా" అని ఆ ఊరివారితో ఆమె చెప్పింది (4:29). ఈ విధంగా ఆమె యితరుల విశ్వాసపు యాత్రకు నాంది పలికింది.

## యేసు మరియు సమరయులు

సుకారను ఊరివారు యాకోబు బావి యొద్దకు వచ్చినప్పుడు, ఆ స్త్రీ చెప్పిన మాటలను బట్టి ప్రభువైన యేసునందు వారికి కొంతమట్టుకు విశ్వాసం ఇంతకు ముందే కలిగింది (4:39). వారు తమ వద్ద ఉండుమని ఆయనను "వేడుకొను"చుండిరి. ("వేడుకొను" అనే క్రియా వాచకం యొక్క కొనసాగు కార్యాన్ని గమనించు.) ప్రభువు దానిని అంగీకరించి వారితో రెండు దినాలు గడిపాడు దానికి ఫలితంగా, "యింకను అనేకులు" నమ్మారు (4:41)! ఈ కథనం యొక్క ముగింపు ప్రతిపాదన ఏ సమరయులకు మొదట యేసును గూర్చి ఆ స్త్రీ తెలిపిందో ఆ సమరయులనుండి వచ్చింది. విశ్వాసపు యాత్రకు వారి మాటలు ఒక మార్గాన్ని చూపుతాయి. "మామట్టుకు మేము విని, యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి" (4:42). వారు మొదట "ఆ స్త్రీ యొక్క మాటను బట్టి ఆయనయందు విశ్వాసముంచిరి" (4:39), అయితే తరువాత వారు

ఆయన "మాటలు వినినందున" విశ్వాసముంచారు (4:41). మనకు పరోక్షంగా ప్రారంభింపబడిన విశ్వాసం యేసు అని పిలువబడే ఆయనతో వ్యక్తిగతమైన అనుభవాన్ని బట్టి వికసించింది!

## యేసు మరియు మనం

దాదాపుగా మనమందరం ఆ సమయంలో మనకంటె బలమైన మరి గట్టిదైన విశ్వాసంగల వారి వీపులపై మన విశ్వాసం ఆనిచ్చుకొని మన ప్రయాణాన్ని ఆరంభిస్తాం. అనేకులకు అది వారి తల్లిదండ్రుల విశ్వాసమై ఉంటుంది. వారి ఒప్పుదలను, సమర్పణను మనం చూస్తాం. మనకు వారిమీదనున్న గౌరవాన్ని బట్టి, వారు నమ్మింది సత్యమై ఉండాలని మనం నమ్ముతాం. ఇతరులకైతే, అది వారి స్నేహితుల యొక్క విశ్వాసమై ఉండవచ్చు. ఒక్కోసారి మనకు అనుమానాలు నిండినప్పుడు, మన స్నేహితుల ధైర్యం మీదను నిశ్చయత మీదను మనం ఆనుకొంటాం. ఇంకను యితరుల విషయంలోనైతే, విశ్వాసం గౌరవనీయుడైన సువార్తికుని జీవితం, మాటలమీద, ప్రత్యేకమైన ఉపదేశకునిమీద, లేక ప్రియుడైన ఒక యవ్వన సేవకునిమీద పెంచుకొనియుండవచ్చు.

ఇంకొకని మాట మీద ఆనుకొని విశ్వాస యాత్రను ఆరంభించడంలో తప్పులేదు! అది సహజము, సాధారణం కూడా – కొన్ని సార్లు అది ఎదురు చూడబడి ప్రత్యేకించి తల్లిదండ్రులచే ప్రార్థించబడినదై యుండవచ్చు. ఈ రకమైన విశ్వాసానికి ఎదురయ్యే ఒకే సమస్య – అది ఎదిగి లోతుగాను బలీయంగాను పరిపక్వమవ్వక తప్పిపోయినప్పుడే తల ఎత్తుతోంది. చిట్ట చివరికి, యితరుల విశ్వాసం మీద కట్టబడిన విశ్వాసము అసంతృప్తికరంగా మారి, వయస్సు పెరిగిన విశ్వాసపు విలువతో అది సరితూగలేదు.

ఈ విధంగా, విశ్వాసము శిశువు యొక్క ఊయల వంటిది. నా కుమార్తెలు చాలా చిన్నవారై ఉన్నప్పుడు, శిశువుల ఊయలలో ఊగుతూ వారిద్దరు ఆనందించారు. వారి తల్లి వంట యింటిలో పని చేసుకొంటున్నప్పుడు, నేను బల్లవద్ద నా పని చేసుకొంటు న్నప్పుడు, వారు ఊయలలో సంతుష్టిగా ఆడుకున్నారు. ఆ చిన్న ప్రాయంలో వారికెంత అవసరమో అంత బలంగా ఆ ఊయల ఉండేది. అది వారిని క్షేమంగాను, భద్రంగాను, వెచ్చగాను, సంతోషంగాను ఉంచేది. ఏదియెలాగున్నా నా కుమార్తెలు యిప్పుడు పదకొండు, పదమూడు సంవత్సరాలవారు. నేడు వారు తమ పాత ఊయలలో కూర్చున్నట్టయితే, వారికది కష్టతరమైన అనుభవంగా ఉంటుంది! వారు అందులో పట్టరు సరిగదా, ఆ అమరిక అంతా సంపూర్ణంగా చతికిలపడుతుంది. అందును బట్టి ఊయల చెడ్డదని అంటామా? తప్పక కాదు! దానికి అధిగమించి వారు పెరిగారు. ఇప్పుడు వారి బరువును మోయగల వేరొకటి వారికి కావలసి వస్తుంది.

విశ్వాసం కూడా ఆలాటిదే. తొలుత, యితరుల విశ్వాసంపై కట్టబడిన విశ్వాసము జీవితానికి సంబంధించిన విషయాలన్నిటిని భరించడానికి చాలినదైయుంటుంది. అయినా, జీవితం గుండా మనలను తీసుకుని వెళ్లడానికి చాలినంత ఎక్కువ బలీయమైనది కావలసిన అవసరం వస్తుంది. ఆలాటి సమయంలో, ప్రభువుతో మన కలయికలోను, ఆయనను గూర్చిన మన సొంత నిశ్చయంతోనూ మన విశ్వాసం ఉంటుంది. నేను చేస్తున్న కాలేజీ

సంఘపు పనిలో తీవ్రమైన నైతిక శోధనలను ఎదుర్కొంటున్న అనేకమంది యువకులను నేను చూస్తాను. నేటి ప్రపంచంలో నిజాయితిగా, పవిత్రతగా, స్వస్థబుద్ధిగా నిలిచియుండడం సవాలుగా మారిపోయింది. తమ తల్లిదండ్రులనుండి వచ్చిన రెండవ తరగతి విశ్వాసం మీదనే విద్యార్థులు ఈ శోధనలను ఎదుర్కొనడమైతే, వారు చాలా యిబ్బందిలో ఉన్నట్టే. వయస్సు వచ్చినవారి పోరాటాలను వారు ఎదుర్కొంటుండగా, ప్రభువైన యేసునందు పరిపక్వమైన విశ్వాసం వారికి అవసరమై ఉంటుంది.

యుక్తవయస్సు అనే అలజడి నీటినుండి ఒక్కసారి తీసుకున్న కఠిన నిర్ణయాలు అదృశ్యం కావు. తరువాత సంవత్సరాలలో తమ వివాహ విషయంలో కఠినమైన విషయాలను ఎదుర్కోవలసి వస్తుంది. “మరణము మనలను ఎడబాపువరకు” అనేది, “దినాలు గడ్డుగా మారేవరకు” అని మారిన ఈ లోకంలో, వివాహితులై నిలిచియుండడానికి సామాజిక ప్రోత్సాహం లభించడం లేదు. కష్టకాలంలో వివాహ బంధం నిలిచి ఉండాలంటే రెండవ రకపు విశ్వాసం కంటె మించినది అవసరమైయుంటుంది. సంఘం కూడా ఆలాటి పరిస్థితినే ఎదుర్కొంటుంది. క్రొత్త నిబంధన పత్రికలలో సహితం, సంఘములన్నీ సమస్యలను ఎదుర్కొంటున్నట్టు తరచుగా కన్పిస్తుంది. సంఘముగా ఉన్న ప్రజలతో మనము విసుగుచెంది దానిలోనుండి కేవలం బయటికి వెళ్లిపోగోరుతాం. ఆ సమస్యను పరిష్కరించుకొనడానికి చాలినంత కాలం తట్టుకొని ఉండడానికి రెండవ స్థానపు విశ్వాసం మనకు సహాయం చేయలేదు.

ఓటమిని మనం ఎదుర్కొన్నప్పుడు పరిపక్వమైన వ్యక్తిగత విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను కూడా మనం చూస్తాం. ఈ సంవత్సరం నేను నా యిరవైయవ సంవత్సరపు కాలేజీ రీ యూనియన్‌కు హాజరవ్వ నిరీక్షిస్తున్నాను. మా పదేళ్ల రీ యూనియన్‌లో, మేమందరం చెప్పుకోదగిన ఓటమిని ఎదుర్కొన్నట్టు కన్పిస్తుంది. ఓటమి అనేది మన జీవితాలలో అనివార్యమైన భాగమైయుంది. మన ఓటమిని మనం ఎలా ఎదుర్కొంటామో అనేదానిమీద మన జీవితాల్లో ఏమి కాబోతున్నామో అనేది ఆధారపడియుంటుంది. మన ఓటమిలను ఎదుర్కొనడంలో రెండవ స్థానపు విశ్వాసం కొద్ది సహాయాన్ని యిస్తుంది.

కొద్దిసేపు వారసత్వంగా పొందిన విశ్వాసం సరిగానే ఉంటుంది. మనం వెదకి నేర్చుకొని ఎదగడంలో అది ప్రాముఖ్యమైన పాత్రను వహిస్తుంది. వయస్సు వచ్చినవారి లోకాన్ని మనం ఎదుర్కోవలసి వచ్చినప్పుడు, జీవితపు పెనుగాలులు వీచనారంభించి నప్పుడు మనం ఎక్కడ నిలిచియున్నామో, అక్కడ ఎందుకు నిలిచియున్నామో మనం తెలుసుకోడం యుక్తమైయుంటుంది!

## యోహాను సువార్త మరియు నీవు

బలమైన, ధైర్యముగల, ఎక్కువ వ్యక్తిగతమైన విశ్వాసం యొక్క అవసరాన్ని సూచిస్తూ యోహాను సువార్త వ్రాయబడింది. ఈ రచన వ్రాయించడంలో ఆత్మ యొక్క ఉద్దేశమేమై యుందో ఈ సువార్త యొక్క ముగింపులో వివరించాడు:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి ఈ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను (యోహాను 20:30, 31).

యోహాను వ్రాసిన విశ్వాసాన్ని గూర్చి, ఈ పాఠ్య సరళిలో మనం చదువుతూ ఉండగా, యేసు దేవుని కుమారుడని అంగీకరించే దానికి మించిన సంగతిని మనం చూడబోతాం. ఆయన తన వాగ్దానాల విషయంలో సత్యవంతుడైయున్నట్టును, మన సమస్త భారాన్ని యిది వివరిస్తుంది. బైబిలు సంబంధమైన విశ్వాసం ఏదో, ఏది కాదో ఈ సువార్త రచన అంతటిలో యోహాను నిర్వచిస్తూ నకిలీవాటిని విడిచిపెట్టాలని పిలుపునిచ్చాడు. మన సొంత విశ్వాసాన్ని వెదకడంలో సమరయులను అనుసరించాలని ఈ పుస్తకం 98 (తొంభై ఎనిమిది) సార్లు మనకు వ్రేలెత్తి చూపుతోంది. మనం త్వరలో చూడబోతున్నట్టు, విశ్వాస యాత్ర సులభమయ్యిందో లేక సుఖమయ్యిందో కాదు. కష్టతరమైన ప్రశ్నలు ఎదుర్కోవలసి ఉంటుంది, విలువైన నిర్ణయాలు తీసికోవలసి యుంటుంది. ఎంత ఖరీదైనా యాత్ర యోగ్యమైనదే. ఎందుకంటె, ఎవరియందు మనకు నిత్య జీవమున్నదో, దేవుని కుమారుడైన ఆ యేసు క్రీస్తునందు అది మనకు వ్యక్తిగతమైన విశ్వాసాన్ని ప్రసాదిస్తుంది!

## ముగింపు

సి. ఎస్. లూయిస్ యొక్క నార్నియా దినవృత్తాంతాల ఆరంభం ఈ క్రింది సంగతిని తెలుపుతుంది: రెండవ ప్రపంచ యుద్ధపు బాంబులు వేసే కాలంలో లండన్‌నుండి కొంతవరకు క్షేమంగా ఉండే గ్రామీణ ప్రాంతపు యింటికి పిల్లల సమూహాన్ని తరలించారంట. తిరగడానికిని చక్కగా పరిశీలించడానికిని అనేక గదులు కలిగియున్న పెద్ద యింటికి వారిని తీసుకుని వచ్చారు. ఒకరోజు, వారు ఆటలాడుతూ ఉండగా, లూసీ బట్టలు పెట్టుకొనే ఒక పెద్ద దుస్తుల అలమరలోనికి వెళ్లింది. దాని వెనుకతట్టు ఆమె నడచిపోతూ, అది చెట్లలోనికి తెరుచుకున్నట్టు చూచింది. తాను నడచిపోతూ కడకు మంచులో నడచిపోతున్నట్టు తనను తాను కనుగొంది. దుస్తుల అలమరలోనికి నడిస్తే, నార్నియా భూమిలోనికి ప్రవేశించినట్టు ఆమె కనుగొంది.

యోహాను సువార్త కొంతవరకు అలాగే ఉంటుంది. మొదటిగా, యేసును గూర్చిన, రమారమి రెండు వేల సంవత్సరాలకు ముందు జీవించిన అనేకమంది జనులను గూర్చిన రచనయన్నట్టు గోచరిస్తుంది: యేసు మరియు బావి దగ్గర స్త్రీ, యేసు మరియు పుట్టు గ్రుడ్డివాడు, యేసు మరియు కానాలోని పెండ్లి అతిథులు వగైరా ఉన్నారు. ఈ కథలను మనం చదువుతూ, పరిశీలించుచూ ఉండగా, మనం "దుస్తుల అలమరలో" ప్రవేశించి ప్రభువైన యేసుతో ముఖాముఖిగా పరిచయం కలిగియుంటాం! అక్కడ, ఆయన మాటలు వింటూ, ఆయన కార్యాలను తిలకించుచూ, ఆయనతో అన్యోన్య బాంధవ్యం కలిగి – విశ్వాస యాత్ర అనే అతి ప్రాముఖ్యమైన మానవ జాతి ఎరిగిన అతి ఉత్సాహకరమైన యాత్రను చేస్తాం!

ఈ పరిశీలనను మనం కలిసి ఆరంభిస్తుండగా, మొట్టమొదటిగా నీవు బద్ధుడవై ఆ తరువాత నీ యెదుట ఒక గమ్యాన్ని నిలుపుకోమని నీకు తెలుపుతున్నాను. ప్రభువైన యేసు యొక్క జీవితంలోనికి లోతుగా చూడ బద్ధుడవై – "నా జీవితమంతటిలో నేనాయనను నమ్మగలనా?" అనే కదలించు ప్రశ్న వేసికో. తరువాత నీవు నిలుపుకోవలసిన గమ్యం: ఇతరులు ఆయనను గూర్చి నీకు చెప్పిన మాటలను బట్టిగాక, నీవు ఆయనను సంధించడంవలన కలిగిన విశ్వాసం మీద పెంపారుతూ ఉండమని నీకు నేను తెలియజేసికొంటున్నాను. నీవు పదమూడైనా, తొంభై మూడైనా లేక నీవు క్రైస్తవుడవు కాకపోయినా, అరవై ఏండ్లుగా క్రైస్తవుడవైనా ఈ సమర్పణ మరియు ఈ గమ్యం అతి ప్రాముఖ్యమైనవని గుర్తించు! జీవితంలో అతి ప్రాముఖ్యమైన ప్రయాణమైన – విశ్వాస యాత్రలో నిలిచియున్న మాతో నీవు చేరుతావా?

---

సూచనలు

[1]Stephen Covey, *7 Habits of Highly Effective People* (New York: Simon & Schuster, 1989), 98.

[2]Ibid.